


# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 23-07-2023 సంపుటి : 04 సంచిక : 282 పేజీలు : 8 వెల : రూ 3-00

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ (ఆ. పి)సెట్ నోటిఫికేషన్ ఇవ్వాలి

### .ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప డిమాండ్



కర్నూలు, జులై 22విభారె న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ సెట్ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతూ ఈరోజు జిల్లా పరిషత్ సమావేశానికి విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మైనార్టీ శాఖ మంత్రి అంజాద్ భాష ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సల్కాపురం అమృత్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు డిగ్రీ అధ్యాపకుల పోస్టులలో ఏపీ సెట్ అర్హత ఉండాలని యూజీసీ నిర్ణయించింది అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా ఏపీ సెట్ నిర్వహించకపోవడంతో ఎంతోమంది నిరుద్యోగులు ఆశతో ఉన్నారు .ప్రభుత్వము విశ్వవిద్యాలయాల్లో రెండు నెలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ధర్మాసనం పేర్కొన్నది .ప్రభుత్వం వెంటనే స్పందించి ఏపీ సెట్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాతనే దాని ఫలితాలు వెలువడిన వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు లేనిపక్షంలో రాష్ట్రంలో ఉన్న ఎంతోమంది ఉన్నత విద్య చదివినటువంటి నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఏపీ సెట్ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పి వెంకటేష్, టీ ఎస్ ఎఫ్ నాయకుడు గౌతమ్ నాయక్, ఏపీ నిరుద్యోగుల సంఘం ఎస్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ విద్యుత్ డిఇఇగా రవికాంత్ చౌదరి



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 22 విభారె న్యూస్:-ఆళ్లగడ్డ విద్యుత్ డిఇఇగా రవికాంత్ చౌదరి శనివారం సాయంత్రం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన నంద్యాల నుంచి ఆళ్లగడ్డకు బదిలీ అయ్యారు. గతంలో డిఇఇ గా ఉన్న సుబ్రహ్మణ్యనీ నంద్యాల ఎస్ పి ఎం కు బదిలీ అయ్యారు. నూతన డిఇఇ రవికాంత్ చౌదరి మాట్లాడుతూ తన పరిధిలో వినియోగదారులకు ఏ సమస్య లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఆళ్లగడ్డలో ఘనంగా త్రివర్ణ పతాకాన్ని ఆమోదించబడిన దినం వేడుకలు



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 22 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలో మన దేశ త్రివర్ణ పతాకాన్ని భారత రాజ్యాంగ పరిషత్ ఆమోదించబడిన దినం సందర్భంగా శనివారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని శ్రీ అరుణోదయ యుపి స్కూల్లో స్కూల్ హెచ్ఎం కే ఇమామ్ హుస్సేన్ మరియు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కలిసి జులై 22 1947 వ సంవత్సరం మన దేశ త్రివర్ణ పతాకం భారత రాజ్యాంగం పరిషత్ ఆమోదించబడిన రోజును జరుపుకుంటూ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ జాతీయ జెండా యొక్క విశిష్టతను గౌరవాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా అమిర్ భాష మాట్లాడుతూ జూలై 22 1947 వ సంవత్సరం మన భారత దేశ త్రివర్ణ పతాకం భారత రాజ్యాంగ పరిషత్ చ్చే ఆమోదించబడిన దినము జరుపుకుంటూ తెలుపుతూ ఆగస్టు 15న 1947సంవత్సరం అధికారికంగా గుర్తించబడినదిని తెలుపుతూ ఈ జాతీయ జెండా రూపకర్త మన తెలుగువాడైన పింగళి వెంకయ్య కావడం యావత్ భారత జాతి గర్వించవలసిన విషయాన్ని తెలుపుతూ తెలుగువారి దేశభక్తిలో సాటి లేరని దేశభక్తిలో వారికి వారే సాటిని తెలిపారు. ఈ జాతీయ జెండాను మనమందరము గౌరవించి వందనం చేయాలి జాతీయ జెండా యొక్క నియమాలిని ప్రతి భారతీయుడు పాటించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ 'ఫోన్ బ్యాంకింగ్ స్కామ్'.. ఆ రంగం నడ్డి విరిచింది: మోదీ



దిల్లీ: కాంగ్రెస్ నేతృత్వంలోని గత యూపీఏ పాలన పై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మరోసారి విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వం స్కామ్‌లతో బ్యాంకింగ్ రంగాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారుఆ కుంభకోణాల కారణంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను చవిచూశాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బ్యాంకులు మళ్లీ కోలుకున్నాయని, ఇప్పుడు ఈ రంగం మరింత బలోపేతమైందని చెప్పారు.'రోజ్‌గార్ మేళా లో భాగంగా శనివారం మరో 70వేలకు మందికి పైగా ప్రధాని మోదీ వర్చువల్‌గా నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ప్రధాని ప్రసంగిస్తూ హస్తం పార్టీపై ధ్వజమెత్తారు. "గత యూపీఏ హయాంలో బ్యాంకింగ్ రంగం తీవ్రంగా నాశనమైంది. గత ప్రభుత్వాలు పాల్పడిన అతిపెద్ద కుంభకోణాల్లో ఫోన్ బ్యాంకింగ్ స్కామ్ ఒకటి. ఇది బ్యాంకింగ్ వ్యవస్థ వెన్నెముకను విరిచేసింది" అని మోదీ విమర్శించారు."ఫోన్ బ్యాంకింగ్ (బ్యాంకులకు ఫోన్లు చేసి)తో ఆ ప్రభుత్వం రూ.వేల కోట్ల రుణాలను వారికి అనుకూలంగా ఉన్న కొందరు శక్తిమంతమైన నేతలు, కుటుంబాలకు మంజూరు చేయించింది. ఆ రుణాలు తిరిగి రాలేదు. దీంతో ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను చవిచూశాయి. నిరర్ధక ఆస్తులు విపరీతంగా పెరిగాయి" అని మోదీ ఆరోపించారు.ఎన్డీయే (ఔఆం) ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బ్యాంకింగ్ రంగంలో దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. బ్యాంకుల నిర్వహణను బలోపేతం చేయడం, చిన్న బ్యాంకులను విలీనం చేయడం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచడంతో ఈ రంగం కోలుకుందన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో ఇప్పుడు బ్యాంకులు రికార్డు లాభాలను నమోదు చేస్తున్నాయ న్నారు. ముద్రా స్కీమ్ వంటి పథకాల తో పేద, రంగ కార్మికు లకు రుణాలు అందుతున్నాయన్నారు.

## సక్సెస్ అనేది యాక్సిడెంట్ కాదు

### కష్టపడితేనే వచ్చేది

### వెటర్నరీ వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్



తిరుపతి,జూలై22: సక్సెస్ అనేది యాక్సిడెంటల్ కాదని.. కష్టపడటం, పోటీతత్వం, త్యాగం, చేసే పనిని ప్రేమించటం, నేర్చుకోవటం ఇలా నిరంతర పక్రియ కావాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ విద్యార్థులకు సూచించారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయ 12వ స్నాతకోత్సవంలో కులపతి హోదాలో గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొని మాట్లాడారు. 'మన భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. హరప్పా నాగరికత కాలం నుంచి భారతదేశంలో పశు వైద్యంపై సమగ్రమైన జ్ఞానం ఉండేది. దేశానికి సంపదను సృష్టించే శక్తి వెటర్నరీ వైద్యులైన మీ చేతుల్లోనే ఉంది. పశు ఆధారిత ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్యం, కాలుష్య రహిత ఆహారం సాధ్యం. అనాదిగా పశువుల నుంచి సేకరించే పాలు, నెయ్యి వంటి వాటితో చేసే పంచగవ్య వైద్యం విలువను ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభిస్తోంది. కలలు కనే ధైర్యం ఉండాలి. వ్యూహాత్మమైన సహనం అందుకు తోడు కావాలి. లేవండి.. మీ లక్ష్యం సాధించే వరకు ఆగకండి అనే వివేకానందుడి మాటలను నిత్యం గుర్తు పెట్టుకోండి.' అని విద్యార్థులు గవర్నర్ హితబోధ చేశారు. ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ 12 వ స్నాతకోత్సవం లో కులపతి హోదాలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు శనివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ వారికి ఘన స్వాగతం లభించింది.

## నిరాశ్రయులకు దుప్పట్లు,పండ్లు పంపిణీ

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 22విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలోని సద్దాం కాలనీలో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో నీ నిరాశ్రయులకు వసతి గృహం నిర్వాహకుడు ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ అడ్వకేట్ అసోసియేషన్ తరపున శనివారం దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్లు మాట్లాడుతూ ఈరోజు నిరాశ్రయులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేయడం తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. తమకు ఉన్నంతలో తోటి వారికి సహాయం చేయడంలో ఉన్న గొప్ప మనసు మరెందులోనూ లేదన్నారు. భవిష్యత్తులో కూడా న్యాయవాదులను అందరం కలిసి అనాధలకు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ సంఘం అధ్యక్షులు రమణయ్య, ఉపాధ్యక్షులు జి మురళీధర్ గౌడ్, సెక్రటరీ శివప్రసాద్ రావు, కోశాధికారి తిరుపాల్ రెడ్డి, సభ్యులు ఖాజా హుస్సేన్, వెంకటసుబ్బయ్య, సుబ్బయ్య, రఘురాం రెడ్డి, షద్రక్, చందన, లత, తోట నరసయ్య, పుత్త మురళి బాబు తదితరులు పాల్గొన్నారు.



## తప్పులు లేని ఓటర్ల జాబితా

### ఇంటింటి సర్వే సమాచారమే కీలకం

విజయవాడ,జూలై22( : తప్పులు తేని ఓటర్ల జాబితా తయారీలో బిఎల్‌వోల డోర్ టు డోర్ వెరిఫికేషన్ సమాచారమే కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు అన్నారు.బిఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా శనివారం సెంట్రల్ నియోజవకర్గంలోని రామకృష్ణాపురం ఫస్ట్‌లైన్ డోర్ నెం 42-4-117లో బిఎల్‌వో యాప్ ద్వారా నిర్వహిస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ సెంట్రల్ నియోజవర్గ పరిధిలో ప్రస్తుతం 2 లక్షల 59 వేల 252 మంది ఓటర్లు నమోదై ఉన్నారన్నారు. 257 మంది బిఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా ను పరిశీలించి, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, చనిపోయిన ఓటర్లను తొలగింపు వంటి వాటికి ఫారం 6,6ఎ,7,8 ద్వారా అందించి ధరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఒక కుటుంబానికి సంబంధించిన ఓట్లు అన్ని ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండేలా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 21వ తేది వరకు బూత్ స్థాయి అధికారులు డోర్ టు డోర్ వెరిఫికేషన్ ద్వారా ఓటర్ల జాబితాను పరిశీలిస్తారన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024లో భాగంగా ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రీ రివిజన్ యాక్టివిటీస్‌లో భాగంగా ఆగస్టు 22వ తేది నుండి 29వ తేది వరకు పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, పున:వ్యవస్తీకరణ, ఓటర్ జాబితాలోను ఎపిక్ కార్డులలోను వ్యత్యాసాలను సరిచేయడం, ఒక బూత్‌లో 1500 ఓటర్లకు మించి గుర్తిస్తే కొత్త బూత్‌కు సిఫార్సు చేయడం, తదితర ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అక్టోబర్ 17వ తేది ముసాయిదా ఓటర్ల జాబితా (డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్) ప్రచురించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 17 నుండి 30 వరకు క్లయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ స్వీకరించడం జరుగుతుందన్నారు.

## పోలవరానికి శనిలా దాపురించిన జగన్

### 2030కి కూడా పూర్తయ్యేలా లేదు: నిమ్మల

ఏలూరు,జూలై22( : పోలవరం ప్రాజెక్టుపై 21 ప్రశ్నల బహిరంగ లేఖను జగన్మోహన్ రెడ్డికి టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ప్రశ్నలపై జగన్ దమ్ముంటే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరానికి జగన్మోహన్ రెడ్డి శనీలా తయారయ్యారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి పోలవరం ప్రాజెక్టు నాశనం, చేసి ముం చేసారని వ్యాఖ్యలు చేశారు. విధ్వంసం, విద్రోహం, చంపడం ఇవన్నీ జగన్మోహన్ రెడ్డి బ్లడ్‌లోనే ఉన్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన పనులకు 2030 వరకు పోలవరం ప్రాజెక్ట్ అవుతుందా అనేది అనుమానం ఉందన్నారు. కమీషన్ల కక్కుర్తి వలన, డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పోలవరంకు చంద్రబాబు హయాంలో అవార్డులు వస్తే, జగన్ హయాంలో చివాట్ల తప్పితే ఏమీ రాలేదన్నారు. పోలవరం ఎందుకు నిషేధం ప్రాంతంగా మార్చారో సమాధానం చెప్పాలని నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు.



## ఆర్ కృష్ణాపురం గ్రామంలో జగనన్న సురక్ష



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 22 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ మండలంలోని అర్.కృష్ణాపురం గ్రామములో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మహబూబ్ ఖాన్, పిఓపిఆర్డి తాహిర్ హుస్సేన్, మండల స్థాయి ఉన్నత అధికారులు ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ జి. లక్ష్మీదేవి, సర్పంచ్ సి. సుభద్రమ్మ , గ్రామ నాయకులు నేట్ల కృష్ణారెడ్డి ,రంగారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి,అశోక్ రెడ్డి మరియు మర్రిపల్లి సర్పంచ్ పత్తి రాజేశ్వరి ,తులసి అన్న గారు ,గ్రామ వాలుంటీర్స్,సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజ్ కు వచ్చి చేరుతున్న వరద

అమరావతి విజయవాడ ప్రకాశం బ్యారేజ్ క వరద నీరు చేరుతోంది. శనివారం ఉదయం ఇన్ ఫ్లో : 17 వేల 377 క్యూసెక్కులు, కాల్వలకు : 5వేల416 క్యూసెక్కులు నమోదయ్యాయి. అధికారులు 14 గేట్లు అడుగు మేర ఎత్తివేసారు. నముద్రంలో కి 10,290 క్యూసెక్కుల నీరు విడుదల చేసారు.

## పోటెత్తిన గోదావరి

దేవిపట్నంభద్రాచలం ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు గోదావరి వరదలు పోటెత్తాయి. భద్రాచలం వద్ద ఇప్పటికే 40 అడుగులకు వరద నీరు వచ్చే చేరడంతో వచ్చిన వరద నీరుని దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. దిగువకు విడుదల చేసిన వరద నీటితో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షం తోడవడంతో పోలవరం ప్రాజెక్టు వద్ద భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఈ సందర్భంగా సర్పంచ్ కలుం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ గోదావరి వరద నీటితో దేవీపట్నంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన గండి పోచమ్మ ఆలయ గోపురాన్ని గోదావరి వరదలు తాకాయని అన్నారు. అలాగే వరదలు కారణంగా పాపికొండలు విహార యాత్రకు సంబంధించిన బోట్లను కూడా తాత్కాలికంగా అధికారులు నిలిపివేశారని అన్నారు. భక్తులు ఎవరు కూడా ఆలయ పరిసర ప్రాంతాలకు రావద్దని మనవి చేశారు. ఈ గోదావరి వరదలు తగ్గుముఖం పట్టిన తర్వాత ఆలయ వున ప్రారంభ తేదీని పత్రిక ముఖంగా తెలియజేస్తామని ఆయన అన్నారు.

### సాలూరు ఆర్టీసీ డిపోను సందర్శించిన ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమల రావు

పార్వతిపురం సాలూరు ఆర్టీసీ డిపో ను ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు సందర్శించారు. అయన వెంట మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏ ఎస్ పి షారొన్ ఇతర అధికారులు వున్ఆనరు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ కు పోలీసులు ముందుగా గౌరవ వందనం చేస్తూ ఆయనకు ఆహ్వానం పలికారు. తరువాత అయన రాష్ట్రంలో 1500 కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు టెండర్లు పిలిచామని త్వరలోనే రాష్ట్రానికి కొత్త బస్సులు రానున్నాయని తెలిపారు. సాలూరు డిపోలో పనిచేసే ఆర్టీసీ ఉద్యోగులు వారి డ్యూటీలో నైపున్యం సాధించిన కొంతమంది ఉద్యోగులకు ప్రశంస పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గవర్నర్ కు ఘన స్వాగతం

తిరుపతి, జూలై22 తిరుపతి జిల్లాలోని ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ 12 వ స్నాతకోత్సవం లో కులపతి హోదాలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు నేటి శనివారం ఉదయం 09.50 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నగవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కి ఘన స్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ కే వెంకట రమణా రెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ పద్మనాభ రెడ్డి గవర్నర్ కి ఘన స్వాగతం పలికారు. వీరితో పాటుగా లైజన్ ఆఫీసర్ భాస్కర్ నాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# ఏపీలో పేలుతున్న మాటల తూటాలు

విజయవాడ, జూలై 22, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మాటల తూటాలు పేలుతున్నాయి. నువ్వొకటంటే నే రెండంటా అన్న రీతిలో మూడు ప్రధాన పార్టీలకు చెందిన అగ్ర నేతలు ఎడాపెడా ప్రత్యర్థులను ఓ ఆట ఆడేసుకుంటున్నారు. తాజాగా ఈ రేసులోకి ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ఎంటరవడంతో మాటల మంటలు పీక్ లెవెల్‌కి చేరినట్లయ్యింది. ఇదివరకు జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు నారా లోకేశ్ చేసే విమర్శలు, ఆరోపణలకు వైసీపీ తరపున మంత్రులు, మాజీ మంత్రులు, మరికొన్ని సార్లు ప్రభుత్వ సలహాదారులు, ఇంకొన్ని సందర్భాలలో ఎమ్మెల్యేలు స్పందించేవారు. కానీ తాజాగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్వయంగా స్పందించడం ప్రారంభించారు. దాంతో ఏపీలో పొలిటికల్ గేమ్ మరింత హీటెక్కే పరిస్థితి కనిపిస్తోంది. ఏపీలో ఎన్నికలకు ఇంకా 9 నెలల గడువుంది. ఏదైనా అనూహ్య నిర్ణయం జరిగితే తప్ప 2024 ఏప్రిల్ నెలలోగానీ ఎన్నికలు జరగవు. కానీ ఏపీలో రాజకీయ వాతావరణం రేపో ఎల్లుండో ఎన్నికలు అన్న చందంగా వుంది. దానికి కారణం ఓవైపు ప్రభుత్వాధినేత వైఎస్ జగన్ వారానికో సంక్షేమ పథకానికి సంబంధించిన కార్యక్రమం ఏర్పాటు చేయడం, అందులో రాజకీయ ప్రసంగాలు చేయడం కొనసాగిస్తున్నారు. ఇంకోవైపు వారాహి విజయ యాత్ర పేరిట పది నెలల ముందుగానే ఎన్నికల ప్రచార పర్వాన్ని ప్రారంభించిన పవన్ కల్యాణ్.. తన ప్రసంగాలను పదునెక్కిస్తున్నారు. తొలివిడత యాత్రకు కొనసాగింపుగా ప్రారంభమైన మలివిడతో ముఖ్యమంత్రి జగన్‌ను జగ్గూ భాయ్ అని.. జగ్గూ అని సంబోధించడం ప్రారంభించారు. ఇంకోవైపు చంద్రబాబునాయుడు ప్రజల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఆయనా ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో అస్త్రాలు ఎక్కుపెడుతున్నారు. మరోవైపు జనవరి నెలాఖరు నుంచి పాదయాత్ర నిర్వహిస్తున్న టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జిల్లాల వారీగా ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెడుతున్నారు. ఇలా పవన్ కల్యాణ్, చంద్రబాబునాయుడు, లోకేశ్ నాయుడుల నుంచి వెల్లువెత్తుతున్న విమర్శలు, ఆరోపణలకు వైసీపీ నేతలు ఎక్కడికక్కడ కౌంటర్లిస్తున్నారు. ఎదురు దాడి చేస్తున్నారు. ఇదంతా కొనసాగుతుండగానే జగన్ మోహన్ రెడ్డి తన మాటల్లో పదును పెంచారు. ప్రసంగాలలో వేడి పెంచారు. ఒకరకంగా చెప్పాలంటే పవన్ కల్యాణ్ ఏపీలో కొనసాగుతున్న వాలంటీర్ల వ్యవస్థనుద్దేశించి చేసిన కామెంట్లు ఏపీలో రాజకీయ కాకను పెంచాయని చెప్పాలి. ఏపీలో లక్షలాది మంది మహిళలు కనిపించకుండా పోయారని, వారి అంతర్ధానం వెనుక వైసీపీకి వెన్నుదన్నుగా నిలుస్తున్న వాలంటీర్లున్నారన్న తీవ్ర ఆరోపణలు చేశారు పవన్ కల్యాణ్. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో ప్రభుత్వాధినేతలు, వాలంటీర్లు పెద్ద ఎత్తున విరుచుకుపడ్డారు. ఆయన కామెంట్లు చేసిన నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూనే వున్నారు. పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తూనే వున్నారు. అయితే, ఎంతో దూరాలోచనతో ఏర్పాటు చేసుకున్న వాలంటీర్ వ్యవస్థపై రాజకీయ ప్రత్యర్థులు కామెంట్ చేయడాన్ని జగన్ మోహన్ రెడ్డి సహించనట్లు కనిపిస్తోంది. దాంతో జులై 21న తిరుపతి జిల్లా వెంకటగిరి వేదికగా జగన్ మోహన్ రెడ్డి స్వరం పెంచారు. క్యారెక్టర్ లేనోళ్ళంగా చక్కగా పని చేస్తున్న వాలెంటీర్లపై కామెంట్స్ చేస్తున్నారంటూ రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలు గుప్పించారు. ఏ నాయకుని పేరు ప్రస్తావించకుండా వారు గతంలో చేసిన వ్యాఖ్యలు, వారి వ్యక్తిగత జీవితంలో జరిగిన పరిణామాలను ఉదహరించారు వైఎస్ జగన్. జగన్ తాజాగా కామెంట్లతో ఏపీలో పొలిటికల్ హీట్ పీక్ లెవెల్‌కి చేరినట్లయ్యింది. నిజానికి జూన్ 14న పవన్ కల్యాణ్ వారాహి విజయ యాత్ర ప్రారంభ సమయంలోనే పొలిటికల్ హీట్ ప్రారంభమైంది. పద్నాలుగో తేదీన యాత్ర ప్రారంభిస్తారని తెలిసిన వెంటనే ఆ ప్రాంతా జిల్లా పోలీసు యంత్రాంగం అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు, వీధి సమావేశాలు నిర్వహించరాదంటూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో అసలు యాత్ర ప్రారంభమవుతుందా లేదా అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. ఎట్టిపరిస్థితుల్లో యాత్ర ప్రారంభమవుతుందని జనసేన రాష్ట్ర నాయకులు ప్రకటించడంతో పార్టీ వర్సెస్ పోలీసులుగా ఉద్రిక్తత ఏర్పడుతుందని అంతా భావించారు. కానీ జూన్ 14న ఎలాంటి ఇబ్బంది లేకుండానే వారాహి విజయయాత్ర ప్రారంభమైంది. యాత్ర ప్రారంభమైన నాలుగైదు రోజులు పవన్ కల్యాణ్ ప్రసంగాలు సాదాసీదాగానే సాగాయి. ఆ తర్వాతే తన ప్రసంగాలను పదునెక్కించడం మొదలుపెట్టారు పవన్ కల్యాణ్. జగన్ మోహన్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేయడం ప్రారంభించారు. జగన్ కుటుంబానికి బైరటీస్ గనులు ఎలా వచ్చాయో చెప్పాలనడంతో ఆరోపణల పర్వంలో వేడి రగులుకుంది. బెంగళూరు నుంచి వచ్చిన ఓ సైంటిస్టు నుంచి బైరటీస్ గనులను లాక్కున్నారంటూ ఆ భూములన్నీ అక్కడి పేద శెట్టి బలిజలవే అన్నారు. ఈక్రమంలోనే పవన్ కల్యాణ్‌పై ఎదురు దాడి ప్రారంభించారు వైసీపీ నేతలు. ఆ తర్వాత జగన్ నుద్దేశించి ఏకవచన ప్రయోగం వైసీపీ నేతలకు మంట పుట్టించింది. అయినా తగ్గని పవన్ కల్యాణ్.. జగన్ ని జగ్గూ భాయ్ అన్నారు. ఇంకా రెచ్చగొడితే జగ్గూ అని పిలుస్తానన్నారు. ఈక్రమంలో మాజీ మంత్రి పేర్ని నాని విలేకరుల సమావేశంలో పవన్ కల్యాణ్‌నుద్దేశించి రెండు చెప్పులను చూపించారు. గతంలో ఓ సభలో పవన్ కల్యాన్ ఒక చెప్పు చూపిస్తే.. పేర్ని నాని మీడియా మీట్‌లో ఏకంగా రెండు చెప్పులు చూపిస్తూ జనసేనానికి వార్నింగ్ ఇచ్చారు. చెప్పుల వ్యవహారంపై వెటకారంగా స్పందించిన పవన్ కల్యాణ్.. తన రెండు చెప్పులను అన్నవరం టెంపుల్ దగ్గర ఎవరో కొట్టేశారంటూ వ్యంగ్యోక్తులు విసిరారు. ఇలా కొనసాగిన వారాహి తొలి విడత తర్వాత రెండో విడతలోను పవన్ కల్యాణ్ ఎక్కడా తగ్గలేదు. దాంతో వైసీపీ తరపున మంత్రులు ఆళ్ళ నాని, అంబటి రాంబాబు, రోజా తదితరులు ఎదురు దాడి ప్రారంభించారు. ఈ వేడి సరిపోదన్నట్లు తాజాగా ముఖ్యమంత్రి స్వయంగా పవన్ కల్యాణ్, లోకేశ్, నందమూరి బాలకృష్ణ, చంద్రబాబులపై వారి పేర్లు ప్రస్తావించకుండా వ్యంగ్యంతో కూడిన విమర్శలు చేశారు. జగన్ తాజా కామెంట్లు ఏపీలో మరోసారి కాకరేపుతున్నాయి. వీటి ఆధారంగా ఆయన రాజకీయ ప్రత్యర్థులు ఎలా స్పందిస్తారనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా మొదలైంది. మొత్తమ్మీద ఏపీలో రాజకీయ నాయకుల మధ్య మాటల మంటలు ఇంటరెస్టింగ్‌గా కొనసాగుతున్నాయి.

# వైఫై రూటర్... కీలకం

కడప, జూలై 22, సీబీఐ మరోసారి వివేకానంద రెడ్డి హత్య కేసులో సంచలన ఆరోపణలు చేసింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలు కుట్ర చేశారని సీబీఐ కోర్టుకు సమర్పించిన చార్జిషీట్లో పేర్కొంది. కుట్ర, హత్య సాక్ష్యాల చెరిపివేతను కూడా ప్రస్తావించింది. గూగుల్ టేక్ అవుట్, ఫోన్ల లొకేషన్ డేటాలు, ఫొటోలను కోర్టుకు సమర్పించింది. వివేకా హత్య కేసు దర్యాప్తు కొనసాగుతోందని.. వివేకా పీఏ కృష్ణారెడ్డిపై అనుమానాలు ఉన్నప్పటికీ తగిన ఆధారాలు లభించలేదని తెలిపింది. సాక్ష్యాల చెరిపివేత సమయంలో అక్కడ మనోహర్ రెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రమేయంపై నిర్ధారణ కాలేదని తెలిపింది. వివేకా ఇంట్లో వైఫై రూటర్లకు కనెక్ట్ అయిన వారి వివరాలు సేకరిస్తున్నామని వివరాలు ఇవ్వాలని అధికారులను కోరామని తెలిపింది. వివేకా రాసిన లేఖపై నిన్ హైడ్రిన్ పరీక్ష నివేదిక రావాలని చెప్పింది. పలు మొబైల్ ఫోన్ల ఫోరెన్సిక్ రిపోర్టులు త్రివేంద్రం సీడాక్ నుంచి రావాల్సి ఉందని తెలిపింది. నిందితులు సునీల్ యాదవ్, ఉదయ్‌కుమార్‌రెడ్డి కడప ఎంపీ అవినాష్‌రెడ్డి ఇంట్లోనూ, ఇంటి పరిసరాల్లోనూ ఉన్నారని గూగుల్ టేక్ అవుట్ ద్వారా తెలుసుకున్నట్టు తెలిపింది సీబీఐ. ప్రాథమిక చార్జిషీట్ లో పేర్కొన్న అంశాలు తుది చార్జిషీట్ లో మార్పులు చేశామని సీబీఐ తెలిపింది. వివేకానందరెడ్డి ఇంట్లో 2019, మార్చి 14న రాత్రి సునీల్ యాదవ్ వున్నాడు. అర్ధరాత్రి దాటాక 2.35 గంటలకు వివేకా నివాసం సమీపంలో, 2.42 గంటలకు నివాసం లోపల ఉన్నాడని.. సునీల్ సెల్ నెంబర్ గూగుల్ టేక్ అవుట్ ద్వారా గుర్తించామని సీబీఐ గతంలో పేర్కొంది. తాజాగా తుది నివేదికలో ఇది నిజం కాదని సీబీఐ కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో స్పష్టం చేసింది. వివేకా ఇంట్లో 2019, మార్చి 14 అర్ధరాత్రి దాటిన తర్వాత సునీల్ యాదవ్ లేడని.. 2019, మార్చి 15న ఉదయం 8.05 గంటలకు వివేకా ఇంటి బయట, 8.12 గంటలకు ఇంటిలోపల వున్నాడని తెలిపింది. గతంలో గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం గూగుల్ టేక్ అవుట్ ద్వారా తెలుసుకున్నాం. కానీ ఏ దేశంలోనైనా స్థానిక కాలమానం ప్రకారమే చూడాలని, గతంలో సమాచార సేకరణలో పొరపాటు జరిగిందని తాజా చార్జిషీట్ లో సీబీఐ పేర్కొంది. వివేకానందరెడ్డి కడప ఎంపీ సీటును ఆశించలేదని వైఎస్ షర్మిల వాంగ్మూలం ఇచ్చినట్టు సీబీఐ తెలిపింది. వివేకా హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డికి సిబిఐ కోర్టు జులై 14వ తేదీన సమన్లు జారీ చేసింది. ఆగస్టు 14న కోర్టుకు హాజరు కావాలని వైకాపా ఎంపి అవినాష్ రెడ్డికి సమన్లు పంపింది. వివేకా హత్య కేసులో అనుబంధ ఛార్జిషీట్ ను సిబిఐ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిపై ఛార్జిషీట్ వేసింది. వివేకా హత్య కేసులో 8వ నిందితుడిగా సిబిఐ అవినాష్ రెడ్డిని చేర్చింది. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకు చేసిన కుట్రలో నిందితుల పాత్ర స్పష్టంగా ఉందని సీబీఐ దాఖలుచేసిన అభియోగ పత్రంలో పేర్కొన్నట్లు తెలిసింది. హత్యకు డబ్బు సమకూర్చిందెవరో తేలాల్సి ఉందన్న కేంద్ర దర్యాప్తు సంస్థ.. ఈ కేసులో సీబీఐ కోర్టుకు అనుబంధ అభియోగపత్రం సమర్పించింది. ఇందులో ౦-6గా ఉదయ్‌కుమార్‌రెడ్డి, ౦-7గా వై.ఎస్.భాస్కరరెడ్డి, ౦-8గా వై.ఎస్.అవినాష్‌రెడ్డిలను పేర్కొంది. వివేకా వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన ఎం.వి.కృష్ణారెడ్డి, వివేకా

ఇంట్లో వంటమనిషి లక్ష్మి కుమారుడు ఏదుల ప్రకాష్‌లను ఇదే కేసులో అనుమానితులుగా పేర్కొంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ అభియోగపత్రం దాఖలు చేసినా.. ఇంకా దర్యాప్తు కొనసాగించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. వివేకా చనిపోయే ముందు రాసిన లేఖలో వేలిముద్రలు, చేతి రాతను గుర్తించడంలో భాగంగా లేఖను కోర్టు నుంచి సీబీఐ తీసుకుని, దిల్లీ ఎఫ్?ఎస్?ఎల్?కు పంపింది. నిన్‌హైడ్రిన్ పరీక్ష ద్వారా వేలిముద్రలను గుర్తించాలని కోరింది. ఎం.వి.కృష్ణారెడ్డి, వంటమనిషి లక్ష్మి కుమారుడు ప్రకాష్‌ను అనుమానితులుగా పేర్కొంది. వీటన్నింటిపై స్పష్టత నిమిత్తం దర్యాప్తును మరికొంతకాలం కొనసాగించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి విజ్ఞప్తిని కోర్టులకు చేయలేదు. గడువు సుప్రీంకోర్టే నిర్ణయించినందున.. అదనపు గడువు కోసం కూడా ఆ కోర్టు దగ్గరే పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందని న్యాయవర్గాలు చెబుతున్నాయి. కానీ సీబీఐ ఇప్పుడు తుది ఛార్జిషీటును మార్చడంతో మొత్తం విషయం అంతా మారిపోయింది.

## డోలిలో 8 కిలోమీటర్లు మృతదేహం

ఏలూరు, జూలై 22, తరాలు మారుతున్న తలరాతలు మారడం లేదని అంటుంది ఆ గిరిజనుల పరిస్థితి. అడవిని నమ్ముకుని కొండ కోనల్లో నివసించే అడవి బిడ్డలకు.. నిత్యం జీవన పోరాటం వెంటాడుతోంది. కనీస సౌకర్యాలు లేక.. అల్లాడిపోతున్నారు ఆ గిరిజనులు. ఎన్నికల సమయంలో చేస్తాం చూస్తామంటున్న ప్రజాప్రతినిధులు కూడా.. మొహం చాటేస్తుండడంతో ఆ గిరిజనుల కష్టాలు తీరడం లేదు. తాజాగా.. ఓ మృతదేహానికి డోలి కట్టి.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఎనిమిది కిలోమీటర్లు మోసారు. ఈ దారుణ ఘటన ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి జిల్లా లో మారుమూల ప్రాంతలో చోటు చేసుకుంది. రోగం వచ్చిన అత్యవసరమైనా.. రహదారి సౌకర్యం లేక డోలి కట్టక తప్పడం లేదు. తాజాగా మహిళ మృతదేహానికి డోలి కట్టారు గిరిజనులు. 8 కిలోమీటర్లు డోలిలో మృతదేహాన్ని మోసుకొని గ్రామానికి తరలించిన ఘటన అందరినీ కలచివేస్తుంది. జీకే వీధి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చిలకల దేవి అనే 22 ఏళ్ల వివాహిత అనారోగ్యం బారిన పడింది. ఆమెను చింతపల్లి పీహెచ్సీ కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దేవి ప్రాణాలు కోల్పోయింది. అయితే ఆమె మృతదేహం తరలించే సమయంలో గిరిజనులకు అసలు కష్టాలు మొదలయ్యాయి. ఆసుపత్రి మృతదేహాన్ని తరలించేందుకు అంబులెన్స్ ను ఇచ్చింది. దీంతో దేవి మృతదేహాన్ని కేవలం శ్యామగడ్డ వరకే తీసుకెళ్లగలికారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు పెద్ద కాలువ నుంచి వరద నీరు ప్రవహిస్తోంది.. మరోవైపు రహదారి సౌకర్యం సరిగా లేకపోవడంతో అంబులెన్స్ ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో దేవి మృతదేహానికి డోలి కట్టారు. మృతదేహాన్ని తీసుకుని వాగుని ఆ డోలీతో దాటుకుంటూ దాదాపుగా ఎనిమిది కిలోమీటర్లు తీసుకుని వెళ్లారు. అతి కష్టం మీద గొల్లపల్లి వరకు మృతదేహాన్ని తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. 'ఇలాంటి ఘటనలు జరగడం ఇదే తొలిసారి కాదు.. గతంలోనూ మా కష్టాలు అనేకసార్లు వివరించాం. వర్షాలు వస్తే మాకు కష్టాలు వర్ణనాతీతం. గడ్డలు పొంగిపోతాయి. మారుమూల గ్రామాల నుంచి బయటకు వెళ్లలేం. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా మా బతుకులు మారడం లేదు. గతంలోనూ మృతదేహాలకు ఇటువంటి దుస్థితే ఎదురయింది. ఇప్పటికైనా మా గోడు విని.. రోడ్డు సౌకర్యం కల్పించి కష్టాలు తీర్చాలి' అని కోరుతున్నారు గాలికొండ ఎంపిటిసి బుజ్జిబాబు. అవును.. ఈ అమాయక అడవి బిడ్డల ఓట్లతో గెలిచే నేతలకు కార్లు ఏసీలు ఫ్లైట్లు కావాలి.. కానీ ఈ గిరిజనులకు మాత్రం తాగేందుకు గుక్కడు మంచినీళ్లు, సరైన రహదార్లు మాత్రం ఉండవు. పాలకుల్లారా.. కాస్త ఆలోచించండి. ఆ అమాయక అడవి బిడ్డల కష్టాలు తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఖ

# పొత్తులపై క్లారిటీ వచ్చేనా...

గుంటూరు, జూలై 22, బెంగళూరులో ఇండియా కూటమి, ఢిల్లీలో ఎన్డీయే కూటమి సమావేశాలు దేశరాజకీయాల్లో ఎన్నికల వేడిని మరింత పెంచాయి. ఈ రెండు సమావేశాలు నేపథ్యంలో ఏపీలో కూడా రాజకీయ చర్చలు తీవ్రంగానే సాగాయి. పాత్రమిత్రులను బీజేపీ కలుపుకుంటుందని, అందులో భాగంగా టీడీపీకి కూడా ఆహ్వానం ఉంటుందని జాతీయ మీడియాలో సైతం కథనాలు వచ్చాయి. ఈలోగా కేంద్రమంత్రి నారాయణస్వామి చేసిన వ్యాఖ్యలు కూడా దీనికి బలాన్నిచ్చాయి. కాని, ఈ కామెంట్లను చంద్రబాబు సీరియస్‌గా తీసుకోలేదు. ఇలాంటి వాటిని పరిగణలోకి తీసుకుని, వెంపర్లాడే ధోరణిలో తాము లేమున్నట్టుగా చంద్రబాబు కామెంట్స్ చేశాఉ. ఎన్డీయే సమావేశానికి టీడీపీకి ఆహ్వానం లేదనే అంశాన్ని పరోక్షంగా చంద్రబాబు ఖరారు చేశారు. ఇదే సమయంలో పవన్‌కళ్యాణ్‌కు అధికారికంగా ఆహ్వానం అందడం, ఆయన హాజరుకావడం సహజంగానే ఆసక్తిని రేకెత్తించింది. ఢిల్లీ చేరుకోగానే పవన్‌కళ్యాణ్ పలు జాతీయ మీడియాతో మాట్లాడారు. అక్కడకూడా ఆయన సీఎం జగన్‌పైనే తాన బాణాలు ఎక్కుపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తీరు, అవినీతి, డేటా చౌర్యం గురించి ఆరోపణలు చేస్తూ, బీజేపీ-జనసేన-టీడీపీ కలిసి పోటీకి దిగాలన్న ఆశాభావాన్ని వ్యక్తంచేయడంతో ఎన్డీయే తరపు సమావేశానికి దళారీగా వెళ్లారంటూ వైసీపీ విమర్శలు చేసింది. ఎన్డీయే వేదికగా పవన్‌కళ్యాణ్ ఏం మాట్లాడారన్న ఆసక్తి కంటే ఆ తర్వాత అమిత్‌షాతో, జేపీ నడ్డాలతో ఏం మాట్లాడారు? అన్నదానిపైనే రాష్ట్రంలో చర్చ నడిచింది. ఢిల్లీ వర్గాలు అందించిన సమాచారం ప్రకారం రెండు పార్టీలు కలిసే పోటీకి వెళ్లాలన్న విషయాన్ని బీజేపీ అధిష్టానం మరోసారి చెప్పినప్పటికీ, టీడీపీని కూడా కలుపుకు వెళ్లాలన్న అభిప్రాయాన్ని పవన్‌వ్యక్తంచేసినట్టుగా వారు చెప్తున్నారు. అయితే దీనిపై అధికారికంగా పవన్‌కళ్యాణ్‌గాని, జనసేనగాని ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ పరిణామాలు చూసిన ఒక సీనియర్ జర్నలిస్టు.. ఆసక్తికర కామెంట్ చేశారు. చంద్రబాబుకు రాజకీయంగా పవన్ ఒక తప్పనిసరి అవసరంగా మారారని ఆయన అన్నారు. మరోవైపు టీడీపీ శిబిరం కూడా వ్యవహారంపై మౌనంగానే ఉంది. డేటా చౌర్యం ఆరోపణలను ఆపార్టీ పెద్దగా భుజానికి ఎత్తుకున్నట్టు కనిపించడం లేదు. ఇటు బెంగళూరులో ఇండియా సమావేశంపైన కాని, అటు ఢిల్లీలో ఎన్డీయే సమావేశం గురించి కాని ఎలాంటి రెస్పాన్సూ ఆపార్టీ నుంచి లేదు. టీడీపీ రాజకీయ గమనంలో ఇంత తటస్థత ఎప్పుడూ లేదనే చెప్పాలి. తాను రాష్ట్రానికే పరిమితం, కేంద్రస్థాయిలో అంశాలవారీగానే ఆలోచిస్తాం అని తొలినాటినుంచీ వైయస్. జగన్ స్పష్టంచేస్తుండడంతో తాను నిర్ణయించుకున్న దారిలోనే ఆయన నడుస్తున్నారని చెప్పొచ్చు. చిరకు ఏపీలో పొత్తుల విషయం టి-20 క్రికెట్‌లో సూపర్ ఓవర్ ఉత్కంఠ దశకు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## బ్యాంక్ ను ముట్టడించిన డ్వాక్రా మహిళలు

ఏలూరుయూనియన్ బ్యాంకులో డ్వాక్రా మహిళల సొమ్ము బిజినెస్ కరస్పాండెంట్ స్వాహా చేయడంతో డ్వాక్రా మహిళలు బ్యాంకుని ముట్టడింఓఇఇవ. ఆగిరిపల్లి మండలం సగ్గూరు, నర్సింగపాలెం,తోటపల్లి గ్రామాల్లో రూ. 1కోటి 10 లక్షల డ్వాక్రా సంఘాల సొమ్మును యూనియన్ బ్యాంకు బి.సి.(బిజినెస్ కరస్పాండెంట్) స్వాహా చేసినట్లు ఆరోపణ. బాధిత డ్వాక్రా సంఘాల మహిళలతో కలసి ఆగిరిపల్లి యూనియన్ బ్యాంక్ ని ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు ముట్టడించారు. మూడు గ్రామాల్లో రూ.కోటి రూపాయలకు పైగా డ్వాక్రా మహిళల సొమ్ము స్వాహా జరిగినట్లు నిర్ధారణ అయింది. ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు తో యూనియన్ బ్యాంక్ ఏ.జి.ఎం. హరీష్ చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు బ్యాంకు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. పది రోజుల్లో స్వాహా అయిన సొమ్మును మహిళల ఖాతాల్లో జమ చేస్తామని బ్యాంక్ ఉన్నతాధికారులు లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చారు

## జగన్ పర్యటన... చెట్లు నరికివేత

కాకినాడ, జూలై 22, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురంలో ఈనెల 26న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను అధికారులు తొలగించడం వివాదాస్పదం అవుతోంది. స్థానిక ఆర్డిఓ కార్యాలయం నుంచి బాలయోగి ఘాట్ వరకు సీఎం రూట్ మ్యాప్ ప్రకారం రోడ్డు పక్కన ఉన్న చెట్లను అధికారులు కొట్టేశారు. ముఖ్యమంత్రి ఒక్కరోజు పర్యటన కోసం పర్యావరణాన్ని కాపాడే చెట్లను నరికి వేయడం దారుణం అంటూ విపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా సీఎం హెలికాప్టర్ దిగేందుకు ఓల్డ్ పోలీస్ క్వార్టర్స్ వద్ద ఖాళీ స్థలంలో కొబ్బరి చెట్లను నరికి హేలీప్యాడ్ సిద్ధం చేస్తున్నారు అధికారులు. అవి ముప్పై ఏళ్ల వయసు ఉన్న చెట్లని.. వాటిని కొట్టేయాల్సిన అవసరం లేదని అమలాపురం ప్రజలు అంటున్నారు. అమలాపురంలోని ఎస్ కే బీ ఆర్ కళాశాల, కిమ్స్ మెడికల్ కళాశాలలో రెండు హెలీ ప్యాడ్ లు ఉన్నప్పటికీ అవి పరిగణలోకి తీసుకోకుండా రూ. 15 లక్షలు ప్రజాధనం వెచ్చించి.. పెద్ద ఎత్తున చెట్లను కొట్టి వేసి.. కొత్త హెలీప్యాడ్ నిర్మించారన్న విమర్శలు వస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విధ్వంసానికి నిదర్శనం అని, మరోసారి అమలాపురంలో నిరూపితమవుతుందని చెట్లు నరికివేతపై జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు విమర్శలు గుప్పించారు. అమలాపురం చెట్ల నరికి వేత వీడియోలను జనసైనికులు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఎక్కడ సీఎం పర్యటన జరిగిన రోడ్ల వెంట చెట్లు ఉండకూడదన్నట్లుగా అధికారులు అతిగా భద్రతా ఏర్పాట్ల పేరుతో పర్యవరణానికి ఇబ్బంది కలిగిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చివరికి డివైడర్ల మధ్య ఉన్న చెట్లను కూడా తొలగిస్తున్నారు. దీనిపై విమర్శలు వస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

# డిసిసి కార్యవర్గంలో మరో ముగ్గురికి అవకాశం



కర్నూలు, జులై 22విభారె న్యూస్ : కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ లో డిసిసి అధ్యక్షులు ఏం సుధాకర్ బాబు మరో ముగ్గురికి అవకాశం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం. సుధాకర్ బాబు కర్నూల్ నగరానికి చెందిన డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ ని జిల్లా ఉపాధ్యక్షులుగా, ఇటీవల బీఎస్పీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇండ్లూరి లాజరస్ ను జాయింట్ సెక్రటరీగా, హోలగుందా కు చెందిన ముస్లింమైనార్టీ నాయకుడు యం అమానుల్లాను జాయింట్ సెక్రటరీగా నియమించారు. వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నూతనంగా పదవులు చేపట్టిన వారు యం సుధాకర్ బాబు ని మర్యాదపూర్వకంగా శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు పదవులు ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కి మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తామని జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేసి రాబోవు ఎన్నికలలో రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ గుప్త, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ సి బజారన్న, ముస్లిం మైనార్టీ సెల్ సిటీ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, నాగశేషు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న నేస్తం అందరికీ వర్తింప చేయాలి



ఎమ్మిగనూరు టౌన్ జూలై 22 విభారె న్యూస్:-నేతన్న నేస్తం అందరికీ వర్తింప చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయము నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 4 లక్షల మంది చేనేత కార్మికులు ఉన్నారని కేవలం 80600 కుటుంబాలకు నేతన్న నేస్తం మంజూరు చేయడం దారుణం అన్నారు. పథకం నుండి చేనేతలను తొలగించేందుకు 1000 చదరపు అడుగుల ఇల్లు 300 యూనిట్ల విద్యుత్ వినియోగం అంటూ షరతులు పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. నియోజకవర్గంలో 6000 చేనేత కుటుంబాలు ఉంటే కేవలం 19 కుటుంబాలకు మాత్రమే పథకం వర్తింప చేయడం దారుణమన్నారు. చేనేతలకు సొంత ఇల్లు ఉండకూడదా అని ప్రశ్నించారు. టిడిపి హాయంలోబనవాసి దగ్గర టెక్స్టైల్ పార్కుకు94 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని దాన్ని వైసిపి ప్రభుత్వం రద్దుచేసి ఇతర అవసరాలకు వినియోగించడం చేనేతలకు ద్రోహం చేయడమేనన్నారు. ఇకనైనా ప్రతి చేనేత కుటుంబానికి పథకం వర్తింప చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు రాందాస్ గౌడ మీనల్ల, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కైలాష్ యాత్రకు

న్యూఢిల్లీ, జూలై 22, టిబెట్ పీఠభూమిలో కొలువుదీరిన మౌంట్ కైలాష్ ప్రాంతాన్ని శివుని నివాస స్థలంగా భావిస్తారు. అయితే ఈ ప్రాంతానికి ఇండియా నుంచి భక్తులు సందర్శించేందుకు త్వరలోనే అనుమతి లభించనుంది. ఈ విషయాన్ని బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధికారులు వెల్లడించారు. ఇండియా ? చైనా సరిహద్దు ప్రాంతంలోని పితోరాఘర్ జిల్లా నబిధాంగ్ నుంచి లిపులేక్ పాస్ వరకు రోడ్ కట్టింగ్ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దాదాపు ఆరున్నర కిలోమీటర్ల వరకు ఈ పనులు జరుగుతున్నాయని చెప్పారు. సెప్టెంబర్ నాటికి ఇవి పూర్తయితే భక్తులు సందర్శన కోసం మౌంట్ కైలాష్‌కు అనుమతి ఉంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా కైలాష్ ? మానసరోవర్ యాత్ర కరోనా మహమ్మరి వల్ల ఆగిపోయింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ యాత్రను ప్రారంభించలేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఈ యాత్రను ప్రారంభించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. వాతావరణం అనుకూలిస్తే సెప్టెంబర్ నాటికే రోడ్ కట్టింగ్ పనులు పూర్తవుతాయని బీఆర్వో చీఫ్ ఇంజనీర్ విమల్ గోస్వామి తెలిపారు. ఇదిలా ఉండగా శివుని నివాస స్థలంగా భావించే మౌంట్ కైలాష్ ప్రాంతాన్ని దర్శించుకోవాలని ఎంతోమంది భక్తులు కోరుకుంటారు. త్వరలోనే అక్కడికి వెళ్లేందుకు అనుమతి లభించడంతో శివభక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# జూలై 25న రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారాని కై విద్యాసంస్థల బంద్



### ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్ , , ఏఐఎస్ఏ , బీడీఎస్ఎఫ్ , విద్యార్థి సంఘాల పిలుపు

ఆదోని, జులై 22విభారె న్యూస్ :ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నందు విద్యార్థి సంఘాల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి :యస్. షాబీర్ భాష, టీఎన్ఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు : బేస్త సూర్య, ఏఐఎస్ఏ డివిజన్ ప్రధాన కార్యదర్శి:అనిల్, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ : పగడాల రమేష్ లు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయల ఎదుట పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమాలు నిర్వహించామని, ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ , టి ఎన్ ఎస్ ఎఫ్, ఏ ఐ ఎస్ ఏ , బి డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు నాణ్యమైన భోజనం లేక, సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన నిత్యావసరల ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అనేక రూపాలలో ఆందోళన నిర్వహించిన ఈ ప్రభుత్వానికి చలనం లేదని వాపోయారు . అధికారంలోకి రాక ముందు జగన్మోహన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత విద్యార్థుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద, బడుగు, బలహీన, ఇంటర్మీడియట్ విద్యార్థులకు గతంలో ప్రభుత్వం ఉచితంగా మెటీరియల్స్ ఇచ్చేవారని, కానీ ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్ట విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చదువు చెప్పే వారు కరువయ్యారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 53వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం:77 వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద పీజీ విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. నూతన జాతీయ విద్యా విధానం వలన రాష్ట్రంలో వేల సంఖ్యలో స్కూల్స్ మూతపడ్డాయని 3,4,5 తరగతుల విలీనం వలన విద్యార్థులకు విద్య దూరమవుతుందన్నారు. విశ్వవిద్యాలయలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులను కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు . అనంతరం నాయకులందరూ బంద్ పోస్టర్ ను ఆవిష్కరించి, రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 25వ తేదీన జరుగుతున్న బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ సంఘీభావం తెలిపారు, ఈ బందుకు విద్యా సంస్థ యాజమాన్యాలకు , విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు . అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు యు దస్తగిరి, డివిజన్ సహాయ కార్యదర్శి మల్లికార్జున, లక్ష్మీనారాయణ, టీఎన్ఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి : బల్లెకల్ సూర్య, జిల్లా అధికార ప్రతినిధి: తేజ, నూర్ బీడీఎస్ ఎఫ్ డివిజన్ నాయకులు :సాగర్, తాహెరు, మణి, ఏఐఎస్ఏ నాయకులు నరసింహులు, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు

# కర్నూల్ జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఎం పార్టీ మహా పాదయాత్రను జయప్రదం చేయాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కమిటీ మద్దతు ( సిఐటియు )



కర్నూలు, జులై 22విభారె న్యూస్ :కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి పదివేల కోట్లు కేటాయించాలని సిపిఎం పార్టీ చేపట్టిన మహా పాదయాత్ర కోసం మద్దతుగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కమిటీ ఈనెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే మహా పాదయాత్ర సందర్భంగా మద్దతు ఇస్తున్న సందర్భంగా సివిల్ సప్లై డి ఎం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షతన జి బజారి సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణా మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న కర్నూలు జిల్లా అభివృద్ధికి నోచుకోకుండా ఉంది దీనికి కారణం మనల్ని పాలించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణం మన కర్నూల్ నుండి ప్రధానమంత్రి రాష్ట్రపతి కేంద్ర మంత్రులు రాష్టానికి ముఖ్యమంత్రి అయిన కూడా సాగునీరు ప్రాజెక్టులు పరిశ్రమలు నిర్మించకుండా ఉన్నందున మన జిల్లా కరువు కాటకాలకు ప్రజలు వలసలు పోయి ఇతర జిల్లాలో ఉపాధి పొందవలసి నివసించే పరిస్థితి దాపురించింది ప్రజలకు శాపంగా మారిన పాలకుల నిర్లక్ష్యం కర్నూలు జిల్లా అభివృద్ధి చెందాలంటే పదివేల కోట్లు కేటాయిస్తే ప్రాజెక్టులు పరిశ్రమలు నిర్మించవచ్చు అని సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణ అన్నారు యువతకు ఉపాధి అవకాశాలు లేక ఎటు పోలేని పరిస్థితిలో యువత ఉన్నారు కాబట్టి జిల్లాలో ఉన్నటువంటి సివిల్ సప్లై హమాలి యూనియన్ సోదరులందరూ కూడా సిపిఎం పార్టీ చేపట్టే ఈనెల 26వ తేదీ నుండి ఆదోని నుండి మహా పాదయాత్ర ప్రారంభమవుతుంది ఈ పాదయాత్రలో సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లాలో ఎమ్మెల్సీ పాయింట్స్ పనిచేసే హమాలి కార్మిక సోదరులందరూ పాల్గొనాలని అలాగే ఈ నెల 31వ తేదీ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని తెలుపు నివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో శీను పరశురాములు నాగరాజు నారాయణ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు×

# హమాలి కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకురావాలి.

### సిఐటియు డిమాండ్



కర్నూలు, జులై 22విభారె న్యూస్ :హమాలి కార్మికులకు సమగ్రమైన వేతన చట్టం తీసుకురావాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ రాధాకృష్ణ ఎండి అంజిబాబు డిమాండ్ చేశారు హమాలీ కార్మికుల జిల్లా ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ నందు హమాలీ కార్మికుల సమావేశం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ కార్మికులు దుర్భరమైన పరిస్థితిలో ఎదుర్కొంటున్నారని అన్నారు వయసు ఉన్నప్పుడు కష్టపడి పనిచేసి కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్న హమాలీ కార్మికులు వయసు మీద పడిన తర్వాత వృద్ధాప్యంలో తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అందుకని హామాలీల కార్మికులకు ఆరోగ్య సమస్యలు పరిష్కారం కోసం సమగ్రమైనటువంటి ఒక చట్టం తీసుకురావలసి ఉందని వారన్నారు గవర్నమెంట్ హామాలి కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ప్రభుత్వమే వారికి వైద్య సౌకర్యం కల్పించాలని వయసు మీద పడిన తర్వాత వారికి కనీస పెన్షన్ అమలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే వారికి సంక్షేమ బోర్డు అవసరమని సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వం వారికి ఆదుకోవాలని కోరారుమహా పాదయాత్రను జయప్రదం చేయండిఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఈనెల 26 నుండి 31వ తేదీ వరకు జరప తలపెట్టిన మహా పాదయాత్రలో హామాలి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు జిల్లా అభివృద్ధి చెందితేనే హమాలీ కార్మికులకు పనులు దొరుకుతాయని జిల్లా కరువు కాటకాలతో ఉంటే పనులు దొరకవని వారు తెలియజేశారు జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్లాన్ రూపొందించి అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి తీసుకు వెళ్లడానికే సిపిఎం పార్టీ పాదయాత్ర నిర్వహిస్తుందని పాదయాత్రను జయప్రదం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని వారన్నారుహమాలీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశలవారే ఆందోళనలో హమాలీ కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు సంతకాల సేకరణ ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందజేయడం ఆగస్టు 2వ తేదీన జరిగే విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయడం ఆగస్టు 17న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలను జయప్రదం చేయడానికి హమాలీ కార్మికులు కృషి చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ న్యూ సిటీ కార్యదర్శి సాయిబాబా అధ్యక్షులు నరసింహులువే ర్ హౌస్ యూనియన్ నాయకులు విజయుడు నాగస్వాములు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి



ఎమ్మిగనూరు టౌన్ జూలై 22 విభారె న్యూస్:-పట్టణంలోని వీధి వీధిలో సమస్యలు తాండవ మారుతున్నాయని ఇక నైనా పాలకులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా సమస్యలపై ఈనెల 26 నుండి చేపట్టిన మహా పాదయాత్రలో భాగంగా శనివారం పార్టీ పట్టణ కమిటీ సభ్యులతో కలిసి పట్టణంలోని 32,33,34 వార్డులలో పర్యటించారు. వార్డు ప్రజలు తమ సమస్యలను పాదయాత్ర బృందానికి తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు,మురికి కాలువల మరమ్మతులు, మంచినీటి కుళాయిలు, విద్యుత్ సౌకర్యం,పెన్షన్లు తదితర సమస్యలను తెలిపారన్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. మహా పాదయాత్ర ఈనెల 31న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం చేరుకుని పెద్ద ఎత్తున సమస్యలపై ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, చేనేత సంఘం నాయకుడు కృష్ణ, సిపిఎం నాయకులు అబ్దుల్లా, రమేష్, రాజు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు గా నియామక ధ్రువపత్రాన్ని అందించిన.....జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి జూలై 22 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లాలో పనిచేస్తూ బ్రైన్ స్ట్రోక్ వలన హాస్పిటల్ లో చికిత్స పొందుతు ఫిబ్రవరి 2023 న మరణించిన హోంగార్డ్ ఎ. మోహన్ రెడ్డి భార్యకు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నుండి వారికి రావసిన బెన్ఫిట్స్ శనివారం నాడు ఎ. మోహన్ రెడ్డి భార్య ఎ.దీపిక కు హోంగార్డ్ గా నియమిస్తు ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా నంద్యాల జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయం నందు హోంగార్డ్ గా నియమించిన దృవపత్రాన్ని అందించారు .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ విధినిర్వహణలో అలసత్వం వహించకుండా నిబద్ధతతో పనిచేయాలని, పోలీస్ శాఖకు మీ యూనిట్ కి మంచి పేరు తీసుకురావాలని, మీకు ఏ సహాయం కావాలన్నా పోలీస్ డిపార్ట్మెంట్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారి తో పాటు అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు , ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ రంగముణి , ఆర్మ్డ్ రిజర్వ్ , ఇన్స్పెక్టర్ సుధాకర్ , హోంగార్డ్ ఇంచార్జ్ తిరుపమ్ రెడ్డి పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలి-. సీఐటీయూ

నంద్యాల మా ప్రతినిధి జూలై 22 విభారె న్యూస్ :-ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గఫూర్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కే, ధనలక్ష్మి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయం టి, నరసింహయ్య భవన్లో సిఐటియు నంద్యాల జిల్లా నిర్మాణ వర్క్ షాప్ సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి,ఏసురత్నం అధ్యక్షతనతో వర్క్ షాప్ నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ, నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బిల్డింగ్ వర్కర్స్ కు సంక్షేమ అనేది డబ్బులు వాడుకొని రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది యాక్సిడెంట్ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాడుకున్న నిధులను వెంటనే విడుదల చేయాలని అలాగే అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ప్రభుత్వ స్కీం లలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని అలాగే అమాలి ఆటో ఇతర రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారికి కార్మిక చట్టాలు అమలు చేయాలని ఈరోజు రేపు జరగబోయే సిఐటియు జిల్లా వర్క్ షాప్ లో చర్చించుకుని భవిష్యత్తులో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయవలసి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య టి మద్దులు, కె. ఎమ్ డి గౌస్, భాస్కర్ రెడ్డి సహాయ కార్యదర్శులు వి బాల వెంకట్, వెంకట్ లింగం, నాగమణి జిల్లా కోశాధికారి తిరుపతయ్య జిల్లా నాయకులు రత్నమయ్య, మారెన్న సోమన్న భాస్కర్ భారతి లతోపాటు సిఐటియు మండల కార్యదర్శి జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190